సీఎం సహాయనిధి చెక్కు అందజేత

సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న మాజీ మేయర్ పారిజాత

బడంగ్‌పేట్, ఫిబ్రవరి 21: మహేశ్వరం నియోజక వర్గ పరిధిలోని బాలాపూర్‌కు చెందిన భిక్షపతి అనారోగ్యంతో ఆసుపత్రిలో వైద్యం చేసుకున్న పేద కుటుంబానికి సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 60 వేల చెక్కును టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి శుక్రవారం బాధితుడికి అందజేశారు. ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.

ఆస్తి పన్ను ఫిర్యాదుల పరిష్కారం

మలక్ పేట, ఫిబ్రవరి 21: మలక్‌పేట సర్కిల్-6 పరిధిలోని ఆస్తి పన్నుల ఫిర్యాదులను నల్గొండ చౌరస్తాలోని డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో ఈనెల 22 నుంచి మార్చి 29 వరకు పరిష్కరించనున్నట్లు డిప్యూటీ కమిషనర్ జయంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్తి పన్ను ఫిర్యాదులు ఏమి ఉన్నా డీసీ కార్యాలయానికి వస్తే ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఫిర్యాదులు పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. సర్కిల్ -6 పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్ ఫిబ్రవరి 21: అస్మాన్ ఘడ్ సబ్ స్టేషన్ పరిధిలో పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాను నిలిపిస్తున్నట్లు అస్మాన్ ఘడ్ సబ్ డివిజన్ డీఈ విష్ణు వర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ గడ్డి అన్నారం కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి 12.30 వరకు, 11 కేవీ ఆర్య సమాజ్ ఫీడర్ పరిధిలో ఉదయం 11.30 గంటల నుంచి 1 వరకు, 11 కేవీ శ్రీనగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి ఒంటి గంట వరకు, 11కేవీ కోదండ రామ నగర్, 11కేవీ భవానీ నగర్ ఫీడర్ల పరిధి లో ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు.

వివిధ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ: వివిధ సైకాలజీ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్‌ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఫిల్ ఇన్ క్లినికల్ సైకాలజీ, ఎంఫిల్ ఇన్ రిహబిలిటేషన్ సైకాలజీ కోర్సుల మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ రెగ్యులర్, పీఎస్వీ క్లినికల్ సైకాలజీ మొదటి సంవత్సరం రెగ్యులర్, ప్రొఫెషనల్ డిప్లమా ఇన్ క్లినికల్ సైకాలజీ రెగ్యులర్ పరీక్ష ఫీజును వచ్చే నెల 7వ తేదీలోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు. రూ. 200 అపరాధ రుసుముతో 12వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వర లోనే వెల్లడిస్తామని తెలిపారు.

మురికి కూపంగా నాలా

- అడ్డంగా మట్టి దిబ్బలు
- నిలిచిన మురుగు నీరు
- కంటను తలపిస్తున్న నాలా
- దుర్గంధంతో వాహనదారుల ఇక్కట్లు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు
- నాయకుల మధ్య పరస్పర ఆరోపణలు

అడ్డంగా మట్టిదిబ్బలు వేయడంతో మురికి కూపంగా మారిన నాలా

బడంగ్‌పేట్ ఫిబ్రవరి21: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్ద బావి మల్లారెడ్డి గార్డెన్ దగ్గర ఉన్న నాలా కబ్జా చిలికి చిలికి గాలి వానగా మారే ప్రమాదం ఉంది. రెండు సంవత్సరాలుగా నాలా సమస్య జఠిలంగా మారింది. నాలాకు అడ్డంగా మట్టి దిబ్బలు వేయడంతో మురుగు నీరంతా మురికి కూపంగా మారింది. ఈ విషయంపై స్థానికంగా రాజకీయ నాయకుల మధ్య లొల్లి మొదలైంది. బీఆర్ఎస్ నాయకులు నాలాను కబ్జా చేశారని బీజేపీ నాయకులు ఆరోపించగా... నాలాకు అడ్డంగా మట్టి పోసి కబ్జా చేసింది బీజేపీ నాయకులేనని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. నాలాను పూర్తిగా పైనుంచి మూసివేసింది కాంగ్రెస్ నాయకులేనని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాలా కబ్జా అంశం పరిష్కరించడంలో మున్సిపల్ , ఇరిగేషన్ , రెవెన్యూ అధికారులు పూర్తిగా విఫలం చెందారు. నాలాను మూసివేయడంతో మురుగు నీరంతా బడంగ్‌పేట్ ప్రధాన రహదారి మీదకు వచ్చేసింది. స్థానికుల ఫిర్యాదు మేరకు మున్సిపల్ అధికారులు మోటార్లతో మురుగునీటిని కొంతమేరకు బయటకు పంపించారు. అది మూణ్ణాళ్ల మచ్చటగా మారింది. అది ప్రస్తుతం మురికి కుంటను తలపిస్తున్నది. నాలా విషయంలో ఇరిగేషన్ అధికారులు మీర్ పేట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన సందర్భాలు ఉన్నాయి. హెచ్ఎండీఏ అధికారులు సైతం ఈ నాలాను పరిశీలించారు. ఎస్ఎన్‌డీపీ నిధుల ద్వారా నాలా పనులు చేయించాలని నిర్ణయించారు. అయినా ఇప్పటివరకు నాలా సమస్యను ఎటు తేల్చలేక పోయా రు. నాయకుల మధ్య మాటల యుద్ధం తీవ్రమైంది. అధికారులలో చలనం లేదు. రెండు సంవత్సరాలుగా ఈ సమస్యను నాన్చుతూ వస్తున్నారు.

ప్రధాన రహదారిపై దుర్గంధం..

కొన్ని సంవత్సరాలుగా బడంగ్‌పేట్ ప్రధాన రహదారిపై ఉన్న నాలా సమస్యను పరిష్కరించకపోవడంతో మురికికూపంగా మారింది. ఈ రహదారిపై వేల సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగుతుంటాయి. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం, టాటా కంపెనీలు, టీసీఎస్ తదితర కంపెనీలతోపాటు కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలు ఉన్నాయి. మురుగు పేరుకు పోవడంతో దుర్గంధ వాసన వెదజల్లుతుంది. ఉన్నతాధికారులు ప్రజా ప్రతినిధులు ఈ దారి వెంట ప్రయాణిస్తున్న సమస్యను పరిష్కరించాలన్న ఆలోచనను మరిచారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌కు కూత వేటు దూరంలో ఉంది. మున్సిపల్ అధికారులు ప్రతిరోజు ఈ నాలామీది నుంచే పోవాల్సి ఉంటుంది. అధికారుల తీరుపై స్థానికులు మండిపడుతున్నారు.

కుచించుకుపోయిన నాలా..

మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్ దగ్గర ఉన్న నాలా పూర్తిగా కుచించుకపోయిందని స్థానికులు చెబుతున్నారు. పైన ఉన్న కుంటలన్నీ ఆక్రమణకు గురైనట్లు పేర్కొంటున్నారు. వర్షాకాలంలో పై నుంచి భారీగా వరద నీరు వస్తుందని చెబుతున్నారు. నాలా పెద్ద బావి మల్లారెడ్డి గార్డెన్ దగ్గరనే కబ్జా అయినట్లు చిత్రీకరించడం సరికాదన్నారు. పెద్దబావి మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ వాళ్లే కబ్జా చేశారని బీజేపీ నాయకులు ఆరోపిస్తే.. నాలా కబ్జాకు కాంగ్రెస్ బీజేపీ నాయకులే కారణమని బీఆర్ఎస్ నాయకులు పెద్దబావి ఆనంద్ రెడ్డి, పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి, పెద్దబావి మహేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి ఆరోపిస్తున్నారు. నాలా సమస్యపై మున్సిపల్ కమిషనర్ సరస్వతి ని వివరణ కోరగా ఆమె స్పందించలేదు.

జీఎస్ఐ ఎంప్లాయీస్ నూతన కార్యవర్గం

నూతన కార్యవర్గ సభ్యులు

మన్సూరాబాద్, ఫిబ్రవరి 21: ఎల్బీనగర్, నాగోల్, బండ్లగూడ లోని జీఎస్ఐ కార్యాలయం ప్రాంగణంలో జీఎస్ఐ ఎంప్లాయీస్ అసోసియేషన్ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జీఎస్ఐ ఎంప్లాయీస్ అసోసియేషన్ చైర్మన్ గా అనిల్ కుమార్, వైస్ చైర్మన్లుగా శ్రీనివాసరావు, రవీందర్, ప్రధాన కార్యదర్శిగా సాయిబాబా, సహాయ ప్రధాన కార్యదర్శిగా నితీశ్ సింగ్, ఫైనాన్స్ సెక్రటరీగా మాధవరావు, రీజినల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్స్‌గా జగదీశ్, తులసి బాయి, భవాని, సతీశ్‌కుమార్, అక్బర్ ఖాన్, శంకర్ సింగ్, అమీర్ ఖాన్ ని యమితులయ్యారు. నూతనంగా ఎన్నికైన జీఎస్ఐ ఎంప్లాయీస్ అసోసియేషన్ కార్యవర్గాన్ని జీఎస్ఐ అడిషనల్ డైరెక్టర్ జనరల్, హెచ్ ఓడీ సూరజ్‌పట్ బాజే అభినందించారు.

హోటళ్లలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

తనిఖీలు చేస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు స్వాతి, సిబ్బంది

మలక్ పేట ఫిబ్రవరి 21: మలక్ పేట నియోజకవర్గం లోని ఆజంపుర డివిజన్ పరిధిలోని పలు హోటల్లు, టిఫిన్ సెంటర్ల పై శుక్రవారం ఫుడ్ సేఫ్టీ అధికారి స్వాతి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. హోటల్లు, టిఫిన్ సెంటర్లలో కిచెన్లు అపరిశుభ్రంగా ఉండటం, కిటికీలకు ఎలాంటి తెరలు ఏర్పాటు చేయక పోవడంతో దుమ్ము దూళితో నిండి ఉన్నట్లు గుర్తించారు. అదే విధంగా పాడైపోయిన కూరగాయలను, అవసరమైన ఉష్ణోగ్రతలో నిలువ చేయని చికెన్ వాడుతున్నట్లు గుర్తించారు. అదే విధంగా తలపాగా బ్లౌజులు, ఆప్రాన్లు ధరించకుండా కిచెన్ లో వంటలు చేస్తున్నట్లు గుర్తించిన అధికారులు వారిని హెచ్చరించారు. ఫుడ్ హ్యాండ్లర్లకు మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, ప్రాంగణానికి సంబంధించిన ఫేస్ట్ కంట్రోల్ రికార్డులు కూడా అందుబాటులో లేనట్లు గుర్తించారు. ఎఫ్ఎస్ఎస్ఏఐ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు గుర్తించిన అధికారులు, వారికి నోటీసులు జారీ చేశారు. రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు అపరిశుభ్రతను గమనించిన అధికారులు నిబంధనలను పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేత

లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే బలాల

సైదాబాద్ ఫిబ్రవరి 21: మలక్ పేట నియోజకవర్గం లోని సైదాబాద్ డివిజన్ మండల పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన పేదలకు క ల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కు లను మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల శుక్రవారం అందజేశారు. పాత బస్తీ పంజేషాలోని ఎమ్మెల్యే కార్యాలయంలో 23 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని వాటిని సద్వినియోగం చేసుకునే విధంగా చైతన్యం కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైదాబాద్ మండల రెవెన్యూ అధికారులు, ఎం ఐఎం నాయకులు పాల్గొన్నారు.

జేఎన్టీయూ నూతన వీసీకి అభినందనలు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం పూర్వ విద్యార్థి ప్రొఫెసర్ కిషన్ కుమార్‌రెడ్డి జేఎన్టీయూ నూతన వీసీగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా విద్యార్థి నాయకులు ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు, పరిశోధక విద్యార్థులు కొమ్ము శేఖర్ మాదిగ, వలిగొండ నరసింహ, మామిడాల రవి కుమార్, దుప్పల్లి అనిల్, చౌట గణేశ్ పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణానికి చర్యలు తీసుకోండి

బండ్లగూడ, ఫిబ్రవరి 21: బైరాగిగూడా ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ శరత్ చంద్రను కలిసి స్థానికులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైరాగిగూడా ప్రభుత్వ పాఠశాలకు ఓ స్వచ్ఛత సంస్థ ప్రహరీ కూడా నిర్మించిందని తెలిపారు. కాగా గత రాత్రి ప్రహరీ గోడ పూర్తి స్థాయిలో కుప్పకూలిందని తెలిపారు.

జీఎస్ఐ అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకం

సత్యనారాయణ కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న జీఎస్ఐ ఏడీజీ ఉద్యోగులు

మన్సూరాబాద్, ఫిబ్రవరి 21: నాగోల్, బండ్లగూడ జీఎస్ఐ కార్యాలయం ప్రాంగణంలోని మల్టీపర్పస్ హాల్‌లో శుక్రవారం జీఎస్ఐ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రాంతీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జీఎస్ఐ ఏడీజీ, హెచ్‌వోడీ సూరజ్‌పట్ బాజే మాట్లాడుతూ జీఎస్ఐ అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమైందని వారి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. జీఎస్ఐ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి మదిర సత్యనారాయణ మాట్లాడుతూ జీఎస్ఐ లో రిజర్వేషన్ల రోస్టర్ లను సక్రమంగా నిర్వహించడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను త్వరగా భర్తీ చేయడానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. అనంతరం జీఎస్ఐ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేసిన సత్యనారాయణ కుటుంబ సభ్యులను జీఎస్ఐ ఏడీజీ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. అసోసియేషన్ చైర్మన్ ఆదర్ల మహేశ్, జీఎస్ఐ డీడీజీలు ఎంఎన్ ప్రవీణ్, సత్యనారాయణ మహాపాత్రు, అజయ్ నిర్వాన్, మారుతి, జాయింట్ డైరెక్టర్ తారకేశ్వరరావు, ప్రతినిధులు లింగ్య, రాజశేఖర్, అరుణ్ కుమార్, ఆనంద్ కుమార్, చంద్రయ్య, చక్రేశ్వర్, శివ శంకర్, దయానంద్, యాదగిరి పాల్గొన్నారు.

మాతృభాష పరిరక్షణ అందరి బాధ్యత

ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా జరిగింది. కుమారి గాత్రిని మాతృభాష గొప్పదనంపై గీతాన్ని ఆలపించారు. కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ కె.విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించగా, తెలుగు సహాయాచార్యులు జల్దా విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ..భాషా వైవిధ్య పరిరక్షణ మనందరి బాధ్యత అన్నారు. మాతృభాషతో ఉపాధి అవకాశాలు అనే అంశంపై వివరించారు. కార్యక్రమంలో ఆంగ్ల సహ ఆచార్యులు డా.జి.తిరుపతయ్య, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, డా.సీ హెచ్.సత్యనారాయణ, డా.ఎన్. రాజశ్రీ, డా.ఎస్. యమున, డా.వి.చంద్రకళ, మమత, తెలుగు అధ్యాపకులు పి.ధనలక్ష్మి పాల్గొన్నారు.

– రామంతాపూర్, ఫిబ్రవరి 21

ఎమ్మెల్యేను కలిసిన నూతన కార్యవర్గం

మల్లాపూర్, ఫిబ్రవరి 21: చర్లపల్లి డివిజన్ సోనియాగాంధీనగర్ కాలనీ ఫేస్-3 నూతన కార్యవర్గ సభ్యులు శుక్రవారం ఏఎస్‌రావునగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీలో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని, అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని నూతన కార్యవర్గ సభ్యులకు తెలిపారు. బీఆర్ఎస్ నాయకుడు నేమూరి మహేశ్‌గౌడ్, నూతన అధ్యక్షుడు, ఎం.కన కయ్య, కార్యదర్శి చంద్రం, కోశాధికారి సీహెచ్.వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు పాదపూజ

తల్లిదండ్రులకు పాదపూజ చేస్తున్న విద్యార్థులు

హయత్‌నగర్, ఫిబ్రవరి 21 : సంస్కృతీ సంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్నామని శ్రీచైతన్య స్కూల్ దిల్‌సుఖ్‌నగర్ జోన్ ఏజీఎం సతీశ్ అన్నారు. శుక్రవారం హయత్‌నగర్ బ్రాంచి(సాయినగర్) శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో విద్యార్థులు తల్లిదండ్రులకు పాద పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ అంజనీదేవి మాట్లాడుతూ విద్యార్థులు ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని సూచించారు. శ్రీచైతన్య టెక్నో స్కూల్ ఆర్ఐ వెంకట్‌రెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ రఘువంశీ, డీన్ రఘుపతి, సీబ్యాచ్ ఇన్‌చార్జి సోమయ్య, ఏవో ప్రమోద్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చిలుకానగర్ అభివృద్ధికి నిధులు మంజూరు

రామంతాపూర్, ఫిబ్రవరి 21 : చిలుకానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు అయ్యాయని డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ అన్నారు. డివిజన్‌కు వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన మేయర్ గద్వాల విజయలక్ష్మిని మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. చిల్కానగర్ డివిజన్‌కు రూ.6కోట్ల నిధులు మంజూరు చేసిన గద్వాల్ విజయలక్ష్మికి, ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.చిల్కానగర్ చౌరస్తా వివేకానంద విగ్రహం నుంచి కావేరినగర్ కల్వర్టు వరకు స్ట్రాం వాటర్ డ్రైన్ పైప్‌లైన్ కొరకు రూ.6కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు. చిలుకానగర్ డివిజన్ ప్రధాన రహదారి వివేకానంద విగ్రహం నుంచి కావేరినగర్ కల్వర్టు వరకు స్ట్రాం వాటర్ డ్రైన్ పైప్‌లైన్ బాగ దెబ్బతిన్నదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

రేపటి స్వప్నం కథల సంపుటి ఆవిష్కరణ

కథల సంపుటిని ఆవిష్కరిస్తున్న గోపరాజు నారాయణరావు

ముషీరాబాద్ ఫిబ్రవరి 21: కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ప్రపంచ మాతృ భాషా దినోత్సవం పురస్కరించుకొని జన్నా భట్ల నరసింహప్రసాద్ రచించిన రేపటి స్వప్నం కథల సంపుటి ఆవిష్కరణ సభ చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో జరిగింది. ముఖ్యఅతిథిగా కథారచయిత గోపరాజు నారాయణరావు హాజరై కథల సంపుటి ఆవిష్కరించారు. ఆచార్య ముదిగొండ శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వెంకట సుబ్రహ్మణ్యం, డాక్టర్ సుందరరామకృష్ణ, సుబ్బారావు పాల్గొన్నారు.

ఎంబీఏ వన్ టైం పరీక్ష ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని ఎంబీఏ వన్ టైం పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్‌ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (సీబీసీఎస్), ఎంబీఈ (నాన్ సీబీసీఎస్) కోర్సుల వన్ టైం చాన్స్ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు.

బీఈడీ, ఎంఈడీ వన్ టైం చాన్స్ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని బీఈడీ, ఎంఈడీ కోర్సుల వన్ టైం పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్‌ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ (ఇయర్ వైజ్), బీఈడీ (సెమిస్టర్ వైజ్), ఎంఈడీ (సెమిస్టర్ వైజ్) వన్ టైం చాన్స్ పరీక్షలను వచ్చే నెల ఆరవ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పూర్తి వివరాలను వెబ్‌సైట్‌లో చూడాలన్నారు.

కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నియోజకవర్గ పరిధిలోని కాలనీల సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్‌కు చెందిన సోనియాగాంధీనగర్ ఫేజ్3 సంక్షేమ సంఘం నూతన కమిటి సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి కాలనీలోని సమస్యలను వివరించిన అనంతరం ఆయనను సన్మానించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నేమూరి మహేశ్ గౌడ్, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నల్లోల కనకయ్య, మాదాసు చంద్రం, కోశాధికారి చరక వెంకటేశ్, ఉపాధ్యాక్షులు ఆకుల సంతోష్, సంయుక్త కార్యదర్శి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

– చర్లపల్లి, ఫిబ్రవరి 21

ఎల్బీనగర్ 21: దిల్‌సుఖ్‌నగర్ బాంబు దాడి మృతులకు శుక్రవారం యాంటీ టెర్రరిస్టు ఫోరం ఆధ్వర్యంలో ని వాళులర్పించారు. 2013లో దిల్‌సుఖ్ నగర్‌లో జంట పే లుళ్లలో మరణించిన వారి ఆత్మలకు శాంతి కలుగాలని ఫోరం చైర్మన్లు రవినూతల శశిధర్, నాయకులు, నవీన్, అనంత చారి కోరారు.

23 గురుకుల ప్రవేశ పరీక్ష

ఎల్బీనగర్, ఫిబ్రవరి 21: గురుకుల పాఠశాలలో ప్రవేశానికి చైతన్యపురి గురుకుల మహిళా న్యాయ కళాశాలలో ఈనెల 23న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ మానస ఒక ప్రకటన లో తెలిపారు. 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ప్రవేశాల కోసం ప్రవేశ పరీక్ష ఉంటుందని ఆమె తెలిపారు. ఉదయం 8.30 గంటలకు పరీక్షకు హాజరు కావాలని ఆమె సూచించారు.

ఇంగ్లిష్ విభాగంలో వర్క్‌షాప్

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ ఇంజినీరింగ్ కళాశాలలోని ఇంగ్లీష్ విభాగంలో 'లాంగ్వేజ్ ఇన్ ద డిజిటల్ ఏజ్: హౌ టెక్నాలజీ షేప్స్ కమ్యూనికేషన్' అంశంపై ఒక రోజు వర్క్‌షాప్ శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మంగు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ భాషా అభ్యాసం అనేది కమ్యూనికేషన్‌లో డిజిటల్ మార్పులకు అనుగుణంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రశేఖర్ హాజరై విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఇంగ్లిష్ విభాగం ప్రొఫెసర్ సవీన్ సోడ, ప్రొఫెసర్ సావిత్రి, డాక్టర్ స్ఫూర్తి, డాక్టర్ నరేందర్ పాల్గొన్నారు.

జల మండలి ఎండీని కలిసిన ఎమ్మెల్యే

జలమండలి ప్రధాన కార్యాలయంలో జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌రెడ్డిని శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలో పరిష్కారించాల్సిన డ్రైనేజీ వ్యవస్థ, వాటర్‌వర్క్స్, అభివృద్ధి పనులకు నిధుల మంజూరుపై చర్చించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని ఎండీ వివరించినట్లు తెలిపారు. మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి, హౌసింగ్ బోర్డు కార్పొరేటర్ ప్రభుదాస్ బీఆర్ సీనియర్ నాయకులు గంధం నాగేశ్వర్‌రావు, భైరి నవీన్ గౌడ్, మహేశ్ గౌడ్ పాల్గొన్నారు.

–రామంతాపూర్,ఫిబ్రవరి 21

ముగిసిన శిక్షణ శిబిరం

బన్సీలాల్‌పేట్, ఫిబ్రవరి 21: గాంధీ వైద్య కళాశాలలోని రీజినల్ ట్రైనింగ్ సెంటర్‌లో మూడు రోజుల 'బేసిక్ కోర్స్ ఇన్ మెడికల్ ఎడ్యుకేషన్ శిక్షణ' శిబిరం శుక్రవారం ముగిసింది. ముఖ్య అతిథిగా హాజరైన డీఎంఈ (అకాడమిక్) డాక్టర్ శివరాంప్రసాద్, శిబిరం లో మూడు రోజుల పాటు పాల్గొన్న వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, బోధనా అధ్యాపకులకు సర్టిఫికెట్లను అందజేశారు. వైద్య విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు బోధించే అధ్యాపకులకు నైపుణ్య అభివృద్ధిలో భాగంగా ఎన్ఎంసీ ఆదేశాల మేరకు శిక్షణ ఏర్పాటు చేసిన గాంధీ రీజినల్ సెంటర్ నిర్వాహకులను ఆయన అభినందించారు. 2018లో ఎన్ఎంసీ ప్రవేశపెట్టిన నూతన వైద్య విద్యా విధానంలో ఆధునిక పద్ధతిలో బోధన విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.

PUBLIC NOTICE

General public hereby notice that my client Talla Chandrakala, W/o T. Davaleshwar, is absolute owner of house on land and possessor of admeasuring Area: 31 Sq. Yards, or equivalent to 25.91 Sq. Mtrs, in Survey No. 12, Ward No. 4, Situated Altafnagar Colony of Lingojiguda Village, Saroornagar Mandal R.R. Dist, in this regard my client want legal opinion we went from house my client also sit back on her son's bike on the way at L.B. Nagar Metro station nearby Committee hall they take Xerox of said document which is going to handed over to Advocate for opinion and after take the copies we are reached L.B.Nagar Court and same copies given to Advocate when the advocate want to see Original documents then they are shown the same then they are noticed that one cover misplaced contains